బొడ్రాయి ఉత్సవాల్లో ఎమ్మెల్యే



చైతన్యపురి: చైతన్యపురి డివిజన్ మున్సిపల్ కాలనీలో శనివారం జరిగిన బొడ్రాయి పండుగ ఉత్సవంలో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కాలనీ అధ్యక్షుడు శ్రీహరి, పురుషోత్తం, కృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీర్స్ కాలనీలో జెడ్సీ పర్యటన



ఇంజినీర్స్ కాలనీలోని పార్కును పరిశీలిస్తున్న హేమంత్ కేశవ్ పాటిల్

ఎల్‌బీనగర్: కబ్జాకు గురైన పార్కును అతి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఇంజినీర్స్ కాలనీలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డితో కలిసి పర్యటించి కాలనీలో కబ్జాకు గురైన పార్కుని పరిశీలించారు. పార్కులో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ప్రేమ్‌కుమార్, నిరంజన్, ముకుందరాజు, హరీందర్‌రెడ్డి, రామారావు,వెంకట్ రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

లక్ష్యాన్ని ఎంచుకుని చదవాలి



షూస్, వాటర్‌బాటిల్స్ అందజేస్తున్న కమలా సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని చదవాలని జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి అన్నారు. జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మన్సూరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్, షూస్, సాక్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పాఠశాలలోని సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామలింగం, అరుణ, సిద్దు, నాయకులు పోచబోయిన జగదీష్‌యాదవ్, రామ చంద్రారెడ్డి, నర్రి వెంకన్న, భాస్కర్‌యాదవ్ పాల్గొన్నారు.

కోలుకుంటున్న క్షతగాత్రులు

మన్సూరాబాద్: చౌటుప్పల్ మండలం ఖైతపురం వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇంటలిజెన్స్ విభాగానికి చెందిన అదనపు ఎస్పీ కేడీ ఎంవీఆర్ దుర్గాప్రసాద్ (58), హెడ్ కానిస్టేబుల్ డ్రైవర్ రెడ్డిచర్ల నర్సింహరాజు(54)ల ఆరోగ్యం నిలకడగా ఉందని ఎల్‌బీనగర్ కామినేని హాస్పిటల్ వైద్యులు తెలిపారు. శనివారం ఉదయం హాస్పిటల్‌కు తీసుకువచ్చారని అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని, గాయపడ్డ ఇద్దరికి ప్రాణాపాయం లేదన్నారు. దుర్గాప్రసాద్‌కు పక్కటెముకలు, కాలు ఫ్రాక్చర్ అయ్యిందని, డ్రైవర్‌కు భుజం ఫ్రాక్చర్, చేతులకు గాయాలయ్యాయన్నారు. మరో 24 గంటల దాటితే పూర్తి సమాచారం తెలుపుతామని వైద్యులు స్పష్టంచేశారు. అదనపు ఎస్పీ దుర్గాప్రసాద్ నగరంలోని హైదర్‌షాకోట, హెడ్ కానిస్టేబుల్ నరసింహరాజు కొంపల్లిలో నివాసముంటున్నారు.

సమస్యల పరిష్కారంలో ముందుంటా

మలక్‌పేట: ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. మూసారంబాగ్ డివిజన్ ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలో రూ. 51 లక్షల ఎమ్మెల్యే నిధులతో చేపట్టనున్న మంచినీటి పైపులైన్ పనులను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పైపులైన్, రోడ్లు, పార్కులు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పూర్తి చేశామన్నారు. పెండింగ్ ఉన్న వాటిని సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని సహించబోమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, కాలనీవాసులు దండెం రాజశేఖర్‌రెడ్డి, రంగాచార్యులు,



ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ భాగ్యలక్ష్మిని సన్మానించిన దృశ్యం

హరిగోవింద్, కృష్ణారావు, గోవుల రాములు, మజ్లిస్ నేత ఇలియాస్, వాటర్ వర్క్స్ డీజీఎం హస్మత్‌అలీ, ఏరియా మేనేజర్ వెంకట్ పాల్గొన్నారు.

నియామకం

మలక్‌పేట: మలక్‌పేట నియోజకవర్గం మూసారంబాగ్‌కు చెందిన తుమ్మల బాల్‌రెడ్డి ఈబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డిని బాల్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రవర్ణ నిరుపేదల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

హస్తినాపురం: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఆమె శనివారం పర్యటించి మాట్లాడారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశ్‌గౌడ్, రాజుగౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



హస్తినాపురంలో పర్యటిస్తున్న సుజాతానాయక్

కొత్త వీధి దీపాలు అమర్చాలి

మన్సూరాబాద్: బాలాజీనగర్‌కాలనీలో గత కొన్ని రోజులుగా విధీదీపాలు వెలగటం లేదని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా కొత్త వీధి దీపాలు లేవని, వచ్చాక అమర్చుతామని తెలిపారని స్థానికులు స్పష్టంచేశారు. వీధి దీపాలు వెలగకపోవటంతో రాత్రి సమయాల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వెంటనే నూతన వీధి దీపాలు అమర్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి



జోనల్ కమిషనర్‌కు సమస్యలు వివరిస్తున్న షఫిఉద్దీన్

చాదర్‌ఘాట్: ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌లో పెండింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నను ఎంబీఎం అధ్యక్షుడు షఫియుద్దీన్ కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ, అంతర్గత రోడ్లకు నిధులు విడుదల అయినా పనుల్లో జాప్యం చేస్తున్నారన్నారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో నిత్యం ఫాగింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కూలిన స్టామ్ వాటర్ లైన్



స్ట్రామ్ వాటర్ లైన్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

నాగోలు: తరచూ కురుస్తున్న వర్షాలకు కొత్తపేట డివిజన్ ఎస్ఆర్‌ఎల్ కాలనీలో స్ట్రామ్ వాటర్ లైన్ శనివారం కూలిపోయింది. సమాచారం తెలుసుకున్న కార్పొరేటర్ పవన్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులను పిలిపించి పరిస్థితిని వివరించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నవీన్‌కుమార్, ఏఈ షరీఫ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, హైడ్రా సిబ్బంది, ఎస్ఆర్‌ఎల్ కాలనీ అధ్యక్షులు సుధాకర్, రామేశ్వర్‌గౌడ్, దత్తాత్రేయ, తులసి పాల్గొన్నారు.

● కొత్తపేట పరిధిలోని వరద ముంపు ప్రాంతాలైన గాయత్రిపురం, ఎస్ఆర్‌ఎల్ కాలనీ, నాగేశ్వరరావు కాలనీ, బృందావన్ కాలనీలో రూ.5 కోట్ల వ్యయంతో ట్రంక్ లైన్ పనులు మంజూరైనా ఇప్పటికి ప్రారంభం కాలేదని వెంటనే పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పవన్‌కుమార్ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ కలిసి వినతిపత్రం అందజేశారు.

డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు



మ్యాన్‌హోళ్లను పరిశీలిస్తున్న నరసింహారెడ్డి

చాదర్‌ఘాట్: మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎస్‌జీఎస్ చిలుక నరసింహారెడ్డి పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శనివారం ఆయన మహబూబ్ మాన్షన్ మార్కెట్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించి డ్రైనేజీ మ్యాన్‌హోళ్లను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ మురుగు రోడ్లపై పారకుండా, వర్షపునీరు రోడ్లపై నిల్వకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజ్ఞారెడ్డి, మోబిన్, నాగరాజు, మార్కెట్ సిబ్బంది పవన్, శ్రీకాంత్, పెద్ద రవి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బోనాలకు ప్రత్యేక ఏర్పాట్లు

లింగోజిగూడ: బోనాల ఉత్సవాలకు ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని పలు ఆలయాలను శనివారం ఆయన సందర్శించి మాట్లాడారు. బోనాలు జరిగే ప్రతి ఆలయం వద్ద ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది ముకేష్, సంజీవ, వినయ్, నాగరాజు, సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

రీడింగ్ క్యాబిన్ హాల్ ప్రారంభం



హాల్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

నాగోలు: చాణిక్యపురి కాలనీలో ఏర్పాటు చేసిన రీడింగ్ క్యాబిన్ హాల్‌ను ఉపయోగించుకోవాలని నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అన్నారు. శనివారం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ పార్కులో సీనియర్ సిటిజన్ రీడింగ్ క్యాబిన్ హాల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రావుల చలపతి రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.33, వంకాయ రూ.18, బెండ రూ.40, పచ్చిమిర్చి రూ.55, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.23, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.18, క్యారెట్ రూ.45, దొండ రూ.19, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.22, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.13.